


నిర్మల నానీలు

'ఆత్మీయ' లక్కరాజు నిర్మల

అక్షర నివాళి



ప్రఫుల్ల

1989-2007

ఆత్మీయతనందించే
ప్రఫుల్ల చిరుహాసం
అందరినీ అలరించే
ఉత్ఫుల్ల దరహాసం
ఉత్సాహం ఉత్తేజం
కలబోసిన తేజోమయి

చైతన్యపు కెరటాలను
తలపించే స్నేహమయి
అందమైన ఆ స్మృతులు
నిత్య స్మరణీయాలు
మది మదిలో నిలుచునట్టి
మమతా రస కిరణాలు

నిర్మల నానీలు

లక్కరాజు నిర్మల

సంఘ సేవకురాలు, కవయిత్రి, ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలు

ప్రచురణ :

ఆత్మీయ సాంస్కృతిక సమితి

తార్నాక, హైదరాబాదు.

మార్చి, 2012

ప్రథమ ముద్రణ : 2012

ప్రతులు :1000

ప్రతులకు :
శ్రీ కొండపల్లి నరసింహారావు
12-13-830/15,
తార్నాక, సికింద్రాబాదు-17.

ముఖచిత్రం కాన్సెప్ట్ : శ్రీ కొండపల్లి నరసింహారావు

వెల : 50/-

డి.టి.పి. & సెట్టింగ్ :
క్రియేటివ్ గ్రాఫిక్స్, నాచారం.

ముద్రణ :
ఆత్మీయ సాంస్కృతిక సమితి
12-13-830/15, స్ట్రీట్ నెం. 1,
తార్నాక, సికింద్రాబాదు-17.
ఫోన్ : 040-27014170

Dr. N. Gopi, M.A (Telugu) Ph.D.,
Professor of Telugu (Retd.)
Former Vice-Chancellor
P.S.Telugu University
Former Dean Faculty of Arts
Osmania University
Hyderabad-500 007.

Res. : #13-1/5B,
Srinivasapuram,
Ramanthapur,
Hyderabad - 500 013.
Ph : 040-27037585
Cell : 9391028496

ఆమోద వచనము

నానీల ఆవిర్భావం జరిగి 13 ఏళ్ళు దాటింది. ఒక రూపప్రక్రియ నిత్య నూతనంగా ముందుకు సాగుతూ ఇప్పటికే 200 గ్రంథాల్తో, తన ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శించిందంటే నాకూ ఆశ్చర్యమే! నిక్కచ్చిగా లెక్కపెట్టలేదు కాని సోదరి శ్రీమతి లక్కరాజు నిర్మల రచించిన నానీలు ఏ నెంబరు దగ్గర నిలుస్తాయో తరువాత చూద్దాం.

నిర్మలగారు ఒక సామాజిక తుఫాను. తుఫానులో ఉధృతమైన గాలీ, చినుకులూ ఉంటాయి. గాలి ఆమె చైతన్యానికి చిహ్నమైతే! చినుకులు ఆమెలోని కరుణకు నిదర్శనం.

ఆమె స్థాపించిన స్వచ్ఛంద సంస్థ 'ఆత్మీయ' ద్వారా ఆమె అందిస్తున్న సేవలు శ్లాఘనీయం.

నిరంతరం కవిత్వం వ్రాసేవారికి నిరంతర సంవేదనాత్మక జీవితం ఉంటుంది. ఆ రకంగా ఆమెకు ఎప్పుడు స్పందన కలిగినా డైరీలో రాసుకోవటం అలవాటు. వాటిని 'ముక్తకాలు' అంటారని ఆమెకు తెలియదు. అలాగే ఆమె నానీలు రాసి నాకు చూపిస్తే ఆమె అపారమైన జీవితానుభవం వాటిలో ప్రతిబింబించిందని అనిపించింది.

మబ్బుల్ని చూసి
కుండపోలకబోసుకోకు
ఉత్తర కార్తె చూసి
ఊరుకోకు

పొలం బురదలోకి దిగిన అనుభవం ఉన్నవాళ్ళే ఇలాంటి నానీలు రాయగలరు.

ఓ మిట్ట ఓ గుట్ట
రాయీ రప్ప
వీటి మర్మమే ప్రకృతి
తెలుసుకో అప్ప!

ఈ నానీ లో ఆమె ఆలోచనలోని పరిణతి అభివ్యక్తిలోనిద్విటీ ద్యోతకమవుతాయి. ఇలా ఉదాహరిస్తూ పోతే బుట్టలోని పండ్లన్నీ నేనే ఖాళీ చేసినట్టవుతుంది అది భావ్యం కాదు.

ఈ గ్రంథాన్ని వారి స్వర్గీయ కుమార్తె ప్రఫుల్లకు అంకితమివ్వడం మరో భాష్పోత్సేక మైన ఘట్టం.

సామాజిక కార్యక్రమాల్లో తల మున్కలైన లక్కరాజు నిర్మల గారికి మరిన్ని చేతులు మొలిస్తే తప్ప నిత్యం కవిత్వం రాసే అవకాశం రాదు. నిత్య జీవితంలో అధ్యయనానికి కొంత జాగా మిగుల్చుకొని మరింత ప్రాణవంతమైన కవిత్వం రాయాలని ఆకాంక్షిస్తున్నాను. ఆమె మానవీయ భావాలను నానీల ద్వారా వ్యక్తపరిచినందుకు అభినందిస్తున్నాను.

ఎన్ గోపి

నేనూ - నానీలు

నాగురించి తెలుసు, నీ గురించీ తెలుసు, నాకూ నీకూ ఏంకావాలో ప్రకృతికి తెలుసు. అందుకే అన్నీ తెలిసిన నానీలను ఆవిష్కరింపజేస్తున్నాను!

రోజు నల్ల బల్లపై వ్రాసే సూక్తులే - ఈసారి సాహిత్య సుమగంధంతో నానీ లయ్యాయి.

భావాలన్నీ
మౌనంగా
డైరీలయ్యాయి
నన్ను ఖైదీ చేశాయి

ఈ భావాలను నానీలుగా మలచి సాహిత్య లోకానికి అందించాలనేదే నా చిగురంతాశ.

కేవలం సూక్తులు కవిత్వం కాదని తెలుసు కాని ఎప్పటినుంచో నానీలు వ్రాయాలనే నా ఆసక్తిని కవితామయంగా తీర్చిదిద్దుకోగలిగాను. దానికి నానీల సృష్టికర్త, నానీల నాన్న డా॥ యన్. గోపీ గారి సౌజన్యం కారణం. ఈ రోజు సామాన్య ప్రజల హృదయాలకు ఏ విషయాన్ని సుబోధం చెయ్యాలన్నా నానీలు మంచి సాధనం అనిపించింది.

నా నానీలు డా॥ గోపి గారు చూసి, కోరగానే ఆమోదవచనం రాసినందుకు ఈ పుస్తకం విలువ పెరిగిందని భావిస్తున్నాను. వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

నాకు సహకరిస్తున్న మా మహిళా సంఘం సభ్యులకు, ఆత్మీయ మానసిక వికాస కేంద్రం సభ్యులకు, నన్ను ప్రోత్సహిస్తున్న పెద్దలకు, ముఖ్యంగా మా శ్రీవారు కొండపల్లి నరశింహరావు గారికి నా కృతజ్ఞతలు.

కొన్ని విలువలను నమ్ముకొని, వాటికై శ్రమిస్తూ వాటిని నిలబెట్టుకోవడానికే జీవిస్తున్నా. శాశ్వతంగా నాలో నేనుగా నిలిచిన నా ప్రఫుల్ల దివ్యస్మృతికి నాలోని భావాలను అంకితం చేస్తున్నాను.

అందరికీ శిరస్సు వంచి ప్రణామాలర్పిస్తూ.....

మీ

లక్కరాజు నిర్మల

నిర్మల నానీలు

మొహానికి ఎన్ని
రంగులు వేసినా
స్వభావంలోంచే
భావం పుడుతుంది

ఓ మిట్ట ఓ గుట్ట
రాయీ రప్ప
వీటి మర్మమే ప్రకృతి
తెలుసుకో అప్పా!

మణుగుల కొద్ది
మాటలేల
మణుల్లాంటి
మంచిపని కావాలి గాని

అమ్మయ్య! గాలికి
దొరికింది వెదురు
భారానికి దొరికింది
కుదురు

అణుకువ అందానికి
అలంకారం
మరి అహంకారం?
వికారం.

శత్రువు కోసం
వెతుకుతున్నావా?
అయితే ఓ సారి
లోపలికి చూసుకో!

ఏ విత్తు వేస్తే
ఆ పంట
ఆలోచనను బట్టే
ఆచరణ మరి!

కలుపు మొక్క
ఏపుగా పెరుగుతుంది
వేసిన ఎరువేమో
మొక్కకి కరువు

పచ్చనాకులు
తళతళా మెరుస్తై
మరి ఎండుటాకులు?
గలగలా అరుస్తై

చేతి వ్రాతతో
తలవ్రాత తెలిసినట్టు
ఇల్లును చూస్తే
ఇంటోళ్ళను చూసినట్టే

మబ్బుల్ని చూసి
కుండ వొలకబోసుకోకు
ఉత్తర కార్తె చూసి
ఊరుకోకు

అన్ని బంధాలూ
అనుబంధాలు కావు
త్యాగంలోంచే
అనురాగాలు పుడతాయి

పదాలకు
ప్రాణం పోశావా
అయితే భావం
ప్రణవమైంది చూశావా

గొప్పవాడికంటే
మంచివాడు గొప్ప
రెండూ కలిస్తే
అది ముత్యపు చిప్ప

కష్టనష్టాలు
కదిలే మేఘాలు
రాత్రిపగలు
విడదీయని స్నేహాలు

రోగులకు
మందులు సరేగాని
ముందుగా
ఓ చిరునవ్వు నవ్వు

తిట్టు
పద ప్రయోగంలో కాదు
దాని
భావ ప్రసారంలో ఉంది

కెరటం లాంటిదే
కాలం కూడా
రెండూ
ఎవరి కోసం ఆగవు

ఒంటరితనం
దుర్భరమే కాదనను
కాని చెడుస్నేహం కంటే
నయం

బురద చల్లావు
బాగుంది
అది నీ చేతులకే
అంటింది చూసుకో!

ద్వేషించేవారినుంచి
ప్రేమను ఆశిస్తాం
మరి ప్రేమించే వారికి?
దూరం దూరం.

ప్రస్తుతంలో జీవించు
కాదనను
గతాన్ని మాత్రం
మరువకు

ప్రశ్న అడిగితే
అజ్ఞానం అనుకోకు
ప్రశ్నించకపోతే
విజ్ఞానం రాదు

వినడానికి
కటువుగా ఉంటాయి
ఏమిటవి?
నీ లోపాలు

ఇంతగా శోధిస్తే
అంతేనా దొరికేది?
ప్రాప్తమంటే
అదే మరి!

చెడిన దాన్ని
బాగు చెయ్యి
బాగున్న దాన్ని
చెడగొట్టకోయి

కుళ్ళిన లోకాన్ని చూసి
కుంగనేల
మళ్ళీ ఓ సారి
పూనుకో బేలా!

సానుభూతి

ఎంతైనా వర్షించనీ
ప్రయత్నించి చూడు
హర్షిస్తాను.

ఆ జంట
ఎంతో అన్యోన్యం
ఇంటి గుట్టు
ఈశ్వరునికెరుక !

ఏ పనికైనా
కష్టనష్టాలే
ఇల్లు కట్టి చూడు
పెళ్ళి చేసి చూడు

దానం
ప్రదర్శన కోసం కాదు
ఈ చేయితో చేస్తే
ఆ చేయికి తెలియరాదు

మొరిగే కుక్క
కరవదు గదా!
అలాగే ఉరిమే మేఘం
కురవదు

అర్హత తెలుసుకొని
అడుగు వెయ్యి
ఉడుత కెందుకురా!
ఊర్లో పెత్తనం

సానుభూతి
ఎంతైనా వర్షించనీ
ప్రయత్నించి చూడు
హర్షిస్తాను.

ఆ జంట
ఎంతో అన్యోన్యం
ఇంటి గుట్టు
ఈశ్వరునికెరుక !

ఏ పనికైనా
కష్టనష్టాలే
ఇల్లు కట్టి చూడు
పెళ్ళి చేసి చూడు

దానం
ప్రదర్శన కోసం కాదు
ఈ చేయితో చేస్తే
ఆ చేయికి తెలియరాదు

మొరిగే కుక్క
కరవదు గదా!
అలాగే ఉరిమే మేఘం
కురవదు

అర్హత తెలుసుకొని
అడుగు వెయ్యి
ఉడుత కెందుకురా!
ఊర్లో పెత్తనం

వంటింటి వైద్యమని
కొట్టి పారెయ్యకు
ఉల్లి చేసే మేలు
తల్లి చెయ్యదు

ఉన్నత స్థాయిలో
ఉండగానే సరిపోదు
మాటలూ
ఆ స్థాయిలోనే ఉండాలి

ఆశతో బ్రతుకు
నిరాశ రానీకు
ఊపిరి ఉంటే
ఉప్పమ్మైనా బతకొచ్చు

ఏ పని చేయాలన్నా
విజ్ఞత కావాలి
చెడును
ఒడుపుతో పట్టుకోవాలి.

చల్లని కారులో
ప్రయాణిస్తున్నావా
వేడెక్కిన కాలిబాట
వెక్కిరిస్తుంది చూడు

పసిడి ఎంతున్నా
పిసినిగొట్టే
ఎంగిలి చేత్తో
కాకిని తోలదు !

ఎంత వారైనా
కాంత దాసులే!
ప్రాథమిక సత్యాలు
పాతబడని కాసులు

ఓ మంచి చేస్తే
ఎన్నో విమర్శలు
ఏనుగును చూసి
కుక్కలు మొరగవా!

మన సంప్రదాయం
పూసల్లో దారం
అవిచ్ఛిన్నం
అభిన్నం కూడా

నిద్ర చెదిరి
మనసు అదిరి
కలంకదిలెను
కవితగా

ఎంతో ఎత్తుకు
ఎదిగాడు నిజమే
ఒక నాటికి
నేలకు రావలిసిందే

ఆశలు
మితిమీరుతున్నాయా ?
అయితే బ్రతుకు
గతి తప్పకుండా చూస్కో

సమస్యను గుర్తించు
వయస్సా?
పరిష్కారం
దాని పరిధిలోనే

ఉపకారమా?
నీ ఇష్టం
అపకారం మాత్రం
మొదటికే కష్టం

అవును మౌనం
బంగారమే
అన్నిసార్లూ కాదు
కర్మ కాలనప్పుడు

కోట్ల ధనమున్నా
ఉషస్సును కొనలేం
ఆయుస్సునుకూడా
అంతే!

నిజమే!
ఆలోచన ఉన్నతమే
మరి ఆచరణ?
మహోన్నతం

ఆకాశం
నిర్మలంగా వుంది
దురాలోచనలు లేని
మనస్సులాగ

చింతనం కావాలి
దేనికైనా
చింత తగ్గుతుంది
ఎప్పటికైనా

ఆవగింజను
అలాగే చూస్తుండు
నీకు తెలిసింది
అంతేమరి!

సమస్యలను తీర్చుకునే
తీరికలేదు
వాటికి కారణం
కోరికలే

నూనె లేని దీపం
వెలగదు
ఓర్పులేని వ్యక్తి అంతే
నిలవదు

నీ యోగ్యత
దాచినా దాగదు
పువ్వులోని
సుగంధం లాగ

గౌరవం పొందాలంటే
రహస్యం ఏమీ లేదు
ఇతరుల్ని
గౌరవించడమే

స్నేహ హస్తం
అంటుంటారు
ఆదుకునే వాడే
నిజమైన నేస్తం

అవసరం నీది
అవకాశం వారిది
కీలకమంతా
ఇక్కడే!

విజయానికి
సామర్థ్యం కావాలి
విపత్తుకైతే
మరింత అవసరం

ముందుగా
కష్టమంటే తెలుసుకో
సుఖం విలువ
అదే తెలుస్తుంది

సలహాలు
అందరూ వింటారు
తమకు నచ్చితేనే
ఆచరిస్తారు

మనిషికి
పరిపూర్ణత
సంపదతో రాదు
స్వభావం వల్ల వస్తుంది

అతడు
మంచి చేస్తున్నాడా?
చేస్తున్నట్టు
నటన చేస్తున్నాడా?

ధనమే దైవం
అంటున్నాడు
అది దయ్యమని
తెలియదు పాపం!

ఈ పరిస్థితిలో కూడా
ప్రకాశిస్తున్నాడే!
అవును
అతడు ఉత్తముడు.

మంది కోసం
పాటు పడుతున్నావా?
అయితే వందే అంటారు
అందరూ

ఎక్కడోలేవు
నీ పాలిట పిశాచాలు
నిరాశా
నిస్పృహలు చాలు

ప్రతి మనిషి జీవితం
ఓ గ్రంథమే
చదివే ఓపిక
ఉండాలి అంతే!

వాయిదా వెయ్యకు
పని ఖాయిదా పడుతుంది
రాలిన క్షణాలు
రావు మళ్ళీ

అంత అశాంతి ఎందుకో
ఆలోచించావా?
నీ చుట్టూ
కోరికలే.

తప్పులెంచడం
చాలా తేలిక
మంచిని విస్మరించడం
చాలిక

నేనే తెలివి మంతున్నని
అంటాడు
ఎన్నిసార్లు
మోసపోతారు?

పాప పుణ్యాలు
ఎక్కడో ఉండవు
పర పీడనం
పరోపకారం

నిలకడను బట్టే
మాటకు విలువ
గురిని బట్టే
తూటాకు విలువ

దయాగుణం
తరిగేది కాదు
మంచిమాట
అరిగేది కాదు

జీవితం
ఒక నిరంతర విద్య
నేర్చుకోవడానికి
వయస్సంటూ లేదు

ఇంత చేసి
అంత చెప్పుకుంటారు
గొప్పతనం లేని
గొప్పలివి.

న్యాయం
గెలిస్తే గెలవొచ్చు
కాని గెలిచినదంత
న్యాయం కాదు

చెవిటి వారంటే
వినలేని వారు కాదు
వినిపించినా
విననివారు

బేధాభిప్రాయాలను
నిర్లక్ష్యం చెయ్యకు
అవి మరింత
పెరగొచ్చు

సంఘాన్ని
మార్చాలంటావా?
అయితే ముందు
నీతో మొదలుపెట్టు

అవసరానికి
పనికి రాకపోతే
రత్నాలు కూడా
రాళ్ళతో సమానం

మాటకు మాట
తూటాలా పేల్చావు
మౌనాన్ని
ప్రయోగించి చూడు!

స్నేహమా?
చెయ్యటం ఎంతసేపు
నిలుపుకోలేదంటే
భంగపాటు!

వస్తువులెందుకు
భగవంతుడికి
నీ మనసు మాత్రమే
కావాలి

పుట్టుకా మరణం
రెండు అట్టలు
నట్టనడిమిదే
జీవితం

ధనానికి వారేమో
యజమానులు
మరి వీరు?
దాసాను దాసులు

ప్రజా సేవ
అంటున్నావు గాని
నిజానికి
పెత్తనం చేస్తున్నావు.

విషం నిండిన
బంగారు పాత్రయేల?
అమృతం నిండిన
మట్టి పాత్రే చాలు

మనసులోకి వచ్చింది
అనుమానం
బయటికెళ్ళి పోయింది
అనురాగం

చీకటిలో
నక్షత్రాలగుపిస్తాయి
కష్టాల్లోనే
సత్యాలు తెలుస్తాయి

పరిస్థితులు
మన చేతిలో లేవు
ప్రవర్తన
మన చేతిలోనే

దీపం పేరు వింటే
చీకటి తొలగదు
అన్నాన్ని చూస్తేనే
ఆకలి తీరదు.

చెట్టుకు
వేరులాంటిదే
నివసించే భవనానికి
కనిపించని పునాది

మండుటెండల్లో
మల్లెల జల్లులా
గుండె నిండుగా
మాట్లాడుతున్నావు.

కడుపులో పిండం
బయటకి రానంది
స్త్రీలంటే నేడూ
చులకనే

గత పదేళ్ళుగా
వారే రచయితలా
అదే టాపిక్
మార్పు లేదంతే

వారిలో వారే
పోటీ పడుతూంటే
ఇంకొకరికి
స్థానమెక్కడ !

స్త్రీ కి స్త్రీ యే
శత్రువంటావా?
కారణం
పురుషులు కాదంటావా?

స్త్రీ జనాభా
తరుగుతుందట
రేపటికి రేపు
అమ్మలు కూడా కరువే

విలువ లేనివి
వందలైనా వెలవెల
సారమున్న ఒక్కటున్నా
అది కళ కళ !

డబ్బును నిన్న
లాకర్‌లో దాచుకున్నావ్
ఈనాడు నువ్వు
లాకప్‌లో

భావాలన్నీ
మౌనంగా
డైరీలయ్యాయి
నన్ను ఖైదీ చేశాయి

నిన్ను తలపై
పెట్టుకోవాలనుకున్నా
కానీ నీ స్థాయి
కాళ్ళక్రిందే!

లక్ష్యాలను
కలలు కన్నాడు
తెల్లారేలోగా
అవి కరిగిపోయ్యాయి

ఓ బాధ్యత
తీరిందనగానే
ముందుకొచ్చింది
మరోబాధ్యత నేనున్నానని

గుండె పగిలేలా
ఏడ్చిందామె
అందుకేనా
సముద్రం పొంగింది!



స్వీయ పరిచయం

పేరు : **శ్రీమతి లక్కరాజు నిర్మల**
సంఘ సేవకురాలు, కవయిత్రి, ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలు

ఉద్యోగం : పూర్వం : గణిత శాస్త్ర ఉపాధ్యాయినిగా స్వచ్ఛంద విరమణ
ప్రస్తుతం : గౌరవ సంస్థాపక కార్యదర్శి-ఆత్మీయ సంస్థ

అభిరుచి : సంగీతం -సాహిత్యం - ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనుభవం : ప్రముఖ సంఘ సేవకురాలు, కవయిత్రి 35 సం॥లుగా

ప్రవృత్తి : సంస్థాపక అధ్యక్షురాలు-ఆత్మీయ మహిళా సంక్షేమ సంఘం
వ్యవస్థాపక కార్యదర్శి - ఆత్మీయ మానసిక వికాస కేంద్రం
జీవిత కాల సభ్యురాలు-రెడ్‌క్రాస్ సొసైటి, హైదరాబాద్

రచనలు : త్రిపథ,
సంఘర్షణ,
ఆత్మ'నివేదన',
ఎన్ని'కలలో'
'ఆత్మీయ'సూక్తులు
మరియు 'అక్షరమాల' పిల్లల పాటలు
నిర్మల సూక్తులు,
ప్రఫుల్లోక్తి కవితా సంపుటి

అవార్డులు

నెహ్రూయువ కేంద్ర	: వాలంటరీ యూత్ అవార్డు-1996
జన్మభూమి	: గోల్డ్ మెడల్ అవార్డు
లయన్స్ క్లబ్	: బెస్ట్ టీచర్ అవార్డు
గోల్డ్ స్టార్ అసోసయేషన్	: ప్రతిభా పురస్కార్
కల్చరల్ ఆర్గనైజేషన్స్	: ఉత్తమ సంఘ సేవకురాలు-2000
రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్	: ఉత్తమ ఉపాధ్యాయిని & ఉత్తమ సంఘ సేవకురాలు అవార్డు-2001
తరంగిణి సాంస్కృతిక సమితి	: ఉత్తమ సంఘ సేవకురాలు అవార్డు
లయన్స్ క్లబ్ ఆఫ్ ఎయిర్‌పోర్ట్	: ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు
నగర కేంద్ర గ్రంథాలయం	: ఉత్తమ సంఘసేవకురాలు అవార్డు
ఊయల కమ్యూనికేషన్స్	: స్పెషల్ అవార్డు
విశ్వసాహితి	: బండారు ఈశ్వరమ్మ - 2005
భారతీయ మహిళాశక్తి	: ఉత్తమ సేవా పురస్కారం
యువ ఆర్ట్ థియేటర్స్	: యువరత్న అవార్డు
లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ సిటి	: ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు-2005
శ్రీమిత్ర ఎస్టేట్ (ప్రై) లిమిటెడ్	: ఉత్తమ సేవాసంస్థ అవార్డ్ - 2006
లయన్స్ క్లబ్, హబ్సిగూడ	: ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు-2007
మల్లాది సుబ్బమ్మట్రస్టు	: బెస్ట్ ఆర్గనైజేషన్ అవార్డు (రూ.1,00,000/-) 2008
లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాస్మో	: బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు-2008
చైతన్య ఆర్ట్ థియేటర్స్	: గార్డియన్స్ ఆఫ్ గుడ్‌విల్ అవార్డు-2009
మా టీవి	: బెస్ట్ సోషల్ ఆర్గనైజేషన్ 2010
వంశీ ఇంటర్‌నేషనల్	: ఉగాది పురస్కారం 2011
మానస ఆర్ట్స్	: ఉగాది మహిళా పురస్కారం 2011
యస్.వి.రామారావు సాహిత్య ట్రస్ట్	: ఉత్తమ సాహిత్య పురస్కారం 2011
సచ్చిదానంద కళాపీఠం	: ఉత్తమ మహిళా పురస్కారం 2012

మానసిక వికలాంగుల సేవలో ఆత్మీయ...



మానవ సమాజంలో మానసిక వికలాంగులు అనేకులున్నారు. వీరంతా సృష్టి చరిత్ర రచనలో దొరలిన అచ్చు తప్పులే కాని అవశబ్దాలు కారు. మంచు తెరల వెనక దాగిన మందారాలు వీరు. పొదుపు కొండ కదుపులో దాగిన ఉదయ కిరణాలు వీరు. దేవుడు చెక్కిన అసంపూర్ణ శిల్పాలు వీరు.

వీరు కోరేది అనురాగం, ఆప్యాయత, లాలన-పాలన, చారెడు మమత మరియు దోసెడు ఆత్మీయత. ఈ వెరసీ విరియని మొగ్గలకు యీ ఎదిగీ ఎదగని హృదయాలకు చిగురంత ఆశనూ, చిటికెడు ధైర్యాన్నీ అందిస్తే రేకులు విప్పిన పువ్వులుగా నవ్వుతారు. రేపటి సూర్యుని కిరణాలై వెలుగుతారు.

పగ, ప్రతీకారం, ద్వేషం అసూయ ఇవేమి తెలియని మానవత్వపు ప్రతీకలు వీరు. కాసింత ప్రేమ ఆదరణ కురిపిస్తే చాలు నిలువెల్లా పులకిస్తారు. మనల్ని ఆరాధించి వారి హృదయ గదిలో పదిల పరచుకుంటారు. ఆ ప్రేమ, కరుణ, వాత్సల్యత చూపించే మనసు ఆ కుటంబ సభ్యులకు ఉండదు. పైకి పిచ్చివారిగా, అమాయకంగా కనిపించే బుద్ధి మాంధ్యులంటే ఎందుకూ పనికిరారనే భావంతో వారిని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. వారి పట్ల చూపించవలసిన కనీస ప్రేమను చూపించలేక వదిలేస్తుంటారు. ఏ ఆదరణకు నోచుకోలేక తామెందుకు బ్రతుకుతున్నామో తెలియని అయోమయ స్థితిలో నేడు వేల సంఖ్యలో మానసిక వికలాంగులు జీవచ్ఛవంలా బ్రతుకుతున్నారు. శ్రీమతి లక్కరాజు నిర్మల తన అక్కున చేర్చుకుని వారి జీవితాలను చక్కదిద్దేందుకు 1993వ సం॥లో ఆత్మీయ మానసిక వికాస కేంద్రాన్ని తార్నాక, సికింద్రాబాద్‌లో ప్రారంభించుటకు అంకురార్పణ జరిగింది.

ప్రేమ, అనురాగం, ఆత్మీయత మరియు సంరక్షణల ధ్యేయంగా మానసిక వికలాంగులకు తమ వంతు సదుపాయాలు కలుగజేయాలనే ఉద్దేశ్యంతో కేవలం నలుగురు పిల్లలతో ప్రారంభమైన ఆత్మీయ నేడు 110 మంది పిల్లలతో కళకళ లాడుతూ ఉంది. ఈ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మరియు శిక్షకుల ద్వారా పిల్లలకు ప్రాధమిక విద్య, వృత్తి విద్యలలో శిక్షణ ఇస్తున్నారు. ఫిజియోథెరపిస్టు, స్పీచ్ థెరపిస్ట్, సైకాలజిస్ట్ మరియు పిల్లలకు వైద్య, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆత్మీయ క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు :

ఆత్మీయ పిల్లలకు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరచిన వారికి క్రీడలు, సంగీత నాట్యాలలో శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వము మరియు ఇతర సంస్థలు నిర్వహించిన అనేక కార్యక్రమాల ప్రదర్శనలలో పాల్గొనేటట్లు చేసి వాళ్ళలోని న్యూనతా భావాన్ని పోగొట్టి, వాళ్ళలోని నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఆత్మీయ ముఖ్య ఉద్దేశ్యం.

ప్రతి సంవత్సరం ఆత్మీయ ఆనవాయితీగా 15 సం॥రాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలలను ఆహ్వానించి "ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ స్పోర్ట్స్ మరియు కల్చరల్ కాంపిటీషన్స్" పేరిట కార్యక్రమం నిర్వహించడం ఒక ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో సుమారు 1000మంది మానసిక వికలాంగులు, వారి తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యం పాలుపంచుకుంటారు. సాంస్కృతిక పోటీలు, క్విజ్ పోటీలు మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న మానసిక వికలాంగులందరికీ ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్స్ లను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారి ద్వారా అందించి అందరినీ ఆనంద పరచడమే ఆత్మీయ ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక భోజనం, పాలు, బిస్కెట్స్, పండ్లను అందించే ఏర్పాటు ఆత్మీయ చేస్తూ వచ్చింది.

ప్రభుత్వం మరియు అనేక సంస్థలు నిర్వహించే కార్యక్రమాలలో ఆత్మీయ విద్యార్థులు నాట్య ప్రదర్శనల ద్వారా ఎందరో పెద్దల అభిమానాన్ని, ఆదరణను చూరగొని ఎన్నో అవార్డులు సంపాదించారు.

మానవత్వం పరిమళిస్తున్న దాతలకు, సంస్థలకు విజ్ఞప్తి : ఆత్మీయ సంస్థకు విరాళాలు/ చేయూత అందించాలనుకుంటే విరాళాలను **"Aathmeeya Manasika Vikasa Kendram"** పేరు మీద **DD/Cheque** కానీ **SBH A/c.No. 2045462093280566** కు నేరుగా జమ చేయవచ్చు. మీ ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలకు ఆత్మీయ ఎల్లప్పుడూ కృతజ్ఞతాభి వందనాలు తెలుపుకుంటుంది.

AATHMEEYA MANASIKA VIKASA KENDRAM
#12-13-830/15, StreetNo. 1, Tarnaka,Secunderabad -017.
Mob : 9848468782 / 9949299618 / 040-27014266
email : aathmeeya2003@gmail.com
Website : www.aathmeeya.com

Donations are exempted from Income Tax u/s 80G of I.T.Act.

THE HINDU • THURSDAY, FEBRUARY 3, 2011

Reaching out to the differently-abled

Aathmeeya Manasika Vikasa Kendram has been working with mentally-challenged children

Swathi.V

HYDERABAD: The venue was a sports-meet for differently-abled children organised by the Disabled Welfare Department a few years ago. The chief guest, a Minister, arrived two hours late. It was noon, and some care-takers enquired about lunch.

Sports meet

"Let these dolts depart. We shall serve lunch for the rest," the officer said pointing to a contingent of mentally-challenged children. Lakkaraju Nirmala, the lady who accompanied them overheard it, and that resulted in the annual Inter-District Sports Meet for Special Children by the Aathmeeya Manasika Vikasa Kendram.

The meet is being held for 11 years now, with participation from hundreds of children from across the State.

"We conduct events such as long jump, running race, quiz, drawing and other such competitions and see off every child with prizes for participation," says Ms. Nirmala, the founder-secretary of the Aathmeeya Manasika Vikasa Kendram and Abhyasana School for slow learners.

Started at Tarnaka with four children by the Aathmeeya Mahila Mandali about 18 years ago, the centres grew to 120 in student strength, and 18 in staff.

"On behalf of the women's organisation we had visited slums and found many children with disabilities, uncared and shunned even by parents. We decided to begin a free school for them," recalls Ms.Nirmala, who had been a Government school teacher. Eventually, she got trained from the National Institute for the Mentally Handicapped.

Run from her house, the school now has physiotherapist, speech therapist, and trained teachers. Free lunch is provided as majority of the children are from underprivileged sections.

"A child's IQ levels are assessed to see what kind of training may be imparted before accepting him or her. Children on the border of normalcy are considered as slow learners, and those with low IQ levels are returned with a sorry," she says.

It is not an easy job, and requires enormous patience. Even toilet training needs to be imparted without a hint of disgust. Girls would be taught menstrual hygiene and differentiating between good touch and bad touch.

The highest level is vocational training, where children are taught trades such as screen printing, book binding, marketing, manning of the supermarket counters, and such.

"Recently, I found one of my former students handling wads of currency notes in post office, and I swelled with pride. Moments like this are real tributes to the work we do," Ms.Nirmala beams. Those interested to visit the school or donate may approach her on 99492 99618.



SPREADING CHEER: *Aathmeeya Manasika Vikasa Kendram founder Lakkaraju Nirmala interacting with mentally-challenged children at the Tarnaka centre.*





రచయిత్రి శ్రీమతి లక్కరాజు నిర్మల జన్మదినోత్సవ సందర్భంగా

108 మంది ప్రముఖ మహిళామణులకు

ఆత్మీయ సత్కారము

ప్రఫుల్ల స్మారక ప్రతిభా పురస్కార గ్రహీతలు



2012 ప్రతిభా పురస్కార గ్రహీతలు

ప్రముఖ గాయని శ్రీమతి విజయలక్ష్మి

సంఘసేవకురాలు శ్రీమతి సాజిదా ఖాదర్

మరియు

బాల గాయనీమణులు

2011 ప్రతిభా పురస్కార గ్రహీత

శ్రీ సి.హెచ్. త్రినాథరావు

ఎ.జి.ఎం.-పి.ఆర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా





2010 ప్రతిభా పురస్కార గ్రహీతలు

శ్రీ చొక్కాపు వెంకట రమణ

డా॥ వంశీరామరాజు

డా॥ యం.కె.రాము


ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గార్లు

2009 ప్రతిభా పురస్కార గ్రహీత

ప్రముఖ గాయని

శ్రీమతి సునీత గారు




పచ్చనాకులు
తళతళా మెరుస్తై
మరి ఎండుటాకులు?
గలగలా అరుస్తై